ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152
షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

PL.NO.IR/RNP/SV/26/2026
సంపుటి : 03 సంచిక : 225
మంగళవారం 25 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు..

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని సముద్ర తీరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా సముద్ర స్నానానికి వెళ్లిన నలుగురు యువకుల్లో ఇద్దరు భారీ అలల ఉద్ధృతికి గల్లంతయ్యారు. మరో ఇద్దరు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

ఈ ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటన వివరాలను అడిగి 2లో

గాలింపు ముమ్మరం చేయాలన్న పవన్ కల్యాణ్

కాకినాడ బీచ్‌లో సముద్ర స్నానానికి వెళ్లి ఇద్దరు యువకులు గల్లంతు

ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## ప్రశ్నలు వద్దని చెప్పిన భారత్.. మర్చిపోయిన ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 24)

జీ7 సదస్సులో భాగంగా ఫ్రాన్స్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాల్గొన్న మీడియా సమావేశంపై అగ్రరాజ్య రాయబారి సెర్గియో గోర్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో భాగంగా విలేకరుల నుంచి ప్రశ్నల సెషన్ వద్దని భారత్ ముందుగానే చెప్పిందని, అయితే ట్రంప్ ఆ విషయాన్ని మర్చిపోయారని తెలిపారు. తమ భేటీ గురించి నేతలిద్దరూ ప్రారంభ వ్యాఖ్యలు చేసిన తర్వాత మీడియా ప్రతినిధులు ప్రశ్నలు అడిగేందుకు ట్రంప్ అనుమతించారని వెల్లడించారు. ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్‌లో సెర్గియో గోర్ మాట్లాడుతూ.. మోదీ-ట్రంప్ భేటీ సమయంలో చోటుచేసుకున్న పరిణామాలను వివరించారు. 2లో

# రైతులే పారిశ్రామికవేత్తలు కావాలి..

## గౌర్మే పాప్‌కార్న్ ఒక విప్లవం



- దేశంలో తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన గోర్మే సంస్థ
- సీడ్ ను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు
- 11 ఏళ్లలో 69% మార్కెట్ వాటాతో గోర్మే అద్భుత విజయం సాధించిందన్న సీఎం
- రైతులను పారిశ్రామికవేత్తలుగా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం
- ఫుడ్ ప్రాసెసింగ్‌పై యువత దృష్టి పెట్టాలని చంద్రబాబు పిలుపు
- చింతలపూడి పథకం పూర్తి చేసి నూజివీడు రూపురేఖలు మారుస్తామని హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధిగా కాకుండా ఒక ఆర్థిక శక్తిగా చూడాలని, రైతులను పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని అభివృద్ధి చేసిన 'గౌర్మే పాప్‌కార్నికా' సంస్థ ఒక వినూత్న విప్లవానికి శ్రీకారం చుట్టిందని ఆయన కొనియాడారు. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌తో కలిసి నూజివీడు సమీపంలోని ముసునూరులో జరిగిన గౌర్మే సంస్థ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు, కొత్తరకం పాప్ కార్న్ సీడ్ ను ఆవిష్కరించారు. సంస్థ విజయగాథను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఒకప్పుడు మన దేశంలో అమ్ముడైన ప్రతి పాప్‌కార్న్ గింజపై మనం ఖర్చు చేసిన డబ్బులో 70 శాతానికి పైగా బ్రెజిల్, అర్జెంటీనా వంటి దేశాలకు వెళ్లేది. కానీ, గౌర్మే సంస్థ కృషితో ఇప్పుడు ఆ 70 శాతం ఆదాయం మన దేశ రైతులకే దక్కుతోంది. కేవలం 11 ఏళ్లలో ఈ సంస్థ దేశానికి 125 మిలియన్ అమెరికన్ డాలర్ల (దాదాపు రూ.1000 కోట్లకు పైగా) విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసింది. ఇది మనందరికీ గర్వకారణం" అని ప్రశంసించారు. 2014లో ప్రారంభమైన ఈ సంస్థ, 2లో



## ఏలూరులో ఉపరాష్ట్రపతితో కలిసి కొత్తరకం పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

### ఉపరాష్ట్రపతి, సీఎం చేతుల మీదుగా నాన్-జీఎంవో పాప్‌కార్న్ విత్తనం ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు జిల్లా, ముసునూరు మండలంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు సంయుక్తంగా కీలక ఆవిష్కరణ చేశారు. దేశంలోనే తొలిసారిగా అభివృద్ధి చేసిన నాన్-జీఎంవో (జన్యుపరమైన మార్పులు లేని) పాప్‌కార్న్ మెయిజ్ హైబ్రిడ్ విత్తనాన్ని వారు లాంఛనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ముసునూరు మండలం కాత్రేనిపాడు వద్ద ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌లు ఉపరాష్ట్రపతిని సాదరంగా ఆహ్వానించి వేదిక వద్దకు తోడ్కొని వెళ్లారు. విజయవాడలోని క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా విచ్చేశారు. 'గోర్మే పాప్‌కార్నికా' సంస్థ ఆధ్వర్యంలో ఈ నూతన హైబ్రిడ్ వంగడాన్ని అభివృద్ధి చేశారు. ఇదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్, ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రాసెసింగ్ 2లో

## ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన టంగుటూరి ప్రకాశం పంతులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)



తెలుగువారి సాహసానికి, పౌరుషానికి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ప్రతీకని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఆయన ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించారని పేర్కొన్నారు. ఆదివారం ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజలకు ఆయన చేసిన సేవల్ని గుర్తుచేసుకున్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ప్రతీకని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కొనియాడారు. టంగుటూరి జయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా ఆయనకు నివాళి అర్పించారు. 2లో

## తిరుపతిలో డ్రోన్ బ్యాటరీ తగిలి హోంమంత్రి అనితకు స్వల్పగాయం

### అమరావతి ఛాంపియన్‌షిప్‌లో హోంమంత్రి అనితకు గాయం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

తిరుపతిలో అమరావతి ఛాంపియన్‌షిప్ కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితకు స్వల్ప గాయమైంది. ఓ డ్రోన్‌కు చెందిన బ్యాటరీ ప్రమాదవశాత్తు ఆమె చేతిపై పడటంతో ఈ ఘటన జరిగింది.

వివరాల్లోకి వెళితే, అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో ఓ డ్రోన్‌కు సంబంధించిన బ్యాటరీ ఛార్జింగ్ తగ్గిపోయింది. దాంతో ఆ డ్రోన్ కిందికి 2లో

## 2047 నాటికి విశ్వగురుగా భారత్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)

భారత్ 2047 నాటికి విశ్వగురుగా మారబోతోందని, ప్రపంచాన్ని శాసించే శక్తిగా అభివృద్ధి కానుందని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న 'వికసిత్ భారత్ -2047' యంగ్ పొలిటికల్ లీడర్స్ డైలాగ్ ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ 2014 వరకు దేశంలో సగం మందికైనా బ్యాంకు ఖాతాలు లేవని, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, విద్యుత్ కనెక్షన్ల కొరత ఉండేదన్నారు. మోదీ ప్రధాని అయిన తర్వాత 55 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు, మరుగుదొడ్ల నిర్మాణం, కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారన్నారు. వికసిత్ భారత్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను నెరవేర్చడానికి యువత నడుం బిగించాలన్నారు. దేశంలో రూ.5 లక్షల ఆరోగ్య బీమా ఇచ్చిన ఘనత భాజపా ప్రభుత్వానిదేనన్నారు. మోదీ రాక ముందు బోఫోర్స్, స్పెక్ట్రమ్, 2జీ, కామన్‌వెల్త్, బొగ్గు.. కుంభకోణాలు జరిగాయని, ఈ 12 ఏళ్లలో ఒక్క కుంభకోణమైనా చూశారా అని ప్రశ్నించారు. మహిళా సాధికారత దిశగా 33 శాతం రిజర్వేషన్ బిల్లును వచ్చే ఎన్నికల సమయానికి ఆమోదించేలా చేస్తామన్నారు. 2లో



## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ్

### ఏలూరు జిల్లాలో పర్యటిస్తున్న భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

### దేశంలోనే తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ మొక్కజొన్న విత్తనాన్ని ఆవిష్కరించనున్న ఉపరాష్ట్రపతి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 24)



భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొనేందుకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గన్నవరం విమానాశ్రయంలో మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా పాలుపంచుకోనున్నారు. వివరాల్లోకి వెళితే, ముసునూరు గ్రామంలోని గౌర్మెట్ పాప్‌కార్న్ పరిశ్రమ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా, ఆ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ (జన్యుపరంగా మార్పు చేయని) పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాన్ని 2లో

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com



మొదటి పేజీ తరువాయి

# రైతులే పారిశ్రామిక వేత్తలు కావాలి..

నేడు ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రంగా ఎదగడం, 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులతో 40,000 ఎకరాల్లో సాగు చేస్తూ దేశంలోని 3,400 సినిమా థియేటర్లకు పాప్‌కార్న్‌ను సరఫరా చేయడం అసాధారణ విజయమని కొనియాడారు. సంస్థ ఎండీ పట్టాభిరామారావు గారి కుటుంబానికి వ్యాపార దక్షత, రైతులను ఆదుకునే వారసత్వం ఉన్నాయని గుర్తుచేశారు.వ్యవసాయ రంగంలో విలువ జోడింపు ప్రాధాన్యతను వివరిస్తూ, "ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా, అరటి, మామిడి, మిరప, పసుపు, పామాయిల్ వంటి ఎన్నో వాణిజ్య పంటలు పండుతున్నాయి. అయితే, వాటిని ప్రాసెస్ చేసి, బ్రాండ్ సృష్టించి అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడే రైతు రాజుగా ఎదుగుతాడు. గౌర్మే సంస్థ పొలం నుంచి వినియోగదారుడి వరకు ట్రేసబిలిటీతో ఒక పక్కా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇదే మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర పంటలకు కూడా వర్తింపజేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

ప్రస్తుతం రాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్న ఆక్వా ఉత్పత్తుల్లో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెస్ అవుతోందని, దీనిని 60-70 శాతానికి పెంచగలిగితే ఉపాధి అవకాశాలు, విదేశీ మారక ద్రవ్యం భారీగా పెరుగుతాయని విశ్లేషించారు.

రాష్ట్రంలో నీటి భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో 52 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. అయినప్పటికీ, గతంలో నిర్మించిన పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి రైతులను కొంతవరకు ఆదుకోగలిగాం. నూజివీడు ప్రాంత భవిష్యత్తును మార్చే చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును న్యాయపరమైన అడ్డంకులు తొలగించి త్వరలోనే పూర్తి చేస్తాం. దశాబ్దాల కల అయిన వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఆగస్టు 31న జాతికి అంకితం చేస్తున్నాం. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నీటిని అందిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

దేశంలోని నదుల అనుసంధానం ఆవశ్యకతను నొక్కిచెబుతూ, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఆశయానికి మద్దతునివ్వడం అభినందనీయమన్నారు. "గోదావరి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా, కావేరి నదులను అనుసంధానిస్తే నాలుగు దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయి. ఇదే స్ఫూర్తితో గంగ-బ్రహ్మపుత్ర నదుల నీటిని కూడా సద్వినియోగం చేసుకోగలిగితే దేశ భవిష్యత్తు అప్రతిహతంగా ముందుకు సాగుతుంది" అని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. టెక్నాలజీని వ్యవసాయంతో అనుసంధానించి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి వస్తే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని సూచించారు. గౌర్మే సంస్థ చూపిన 'అవుట్ ఆఫ్ బాక్స్' ఆలోచనా విధానం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి వినూత్న స్టార్టప్‌లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నలు వద్దని చెప్పిన భారత్.. మర్చిపోయిన ట్రంప్

మీడియా సమావేశానికి భారత విదేశాంగ శాఖ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు కానీ.. పూర్తిస్థాయి సమావేశం మాత్రం వద్దని ముందుగానే చెప్పిందని గోర్ తెలిపారు. దానికి ట్రంప్ కూడా సమ్మతించారని చెప్పారు. "సమావేశం ప్రారంభం కాగానే.. మీడియా వాళ్లు వచ్చారు. 50 కెమెరాలు ఉండొచ్చు. ట్రంప్, మోదీ (గ్రావీ వీశీఉ) ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. అనంతరం.. ఏమైనా ప్రశ్నలు ఉన్నాయా అని ట్రంప్ అడిగారు. దాంతో సమావేశం తీరే మారిపోయింది. ఇక ఆ సెషన్ దాదాపు 45 నిమిషాల తర్వాత ముగిసింది" అని గోర్ వివరించారు. భారత్ రిక్వెస్ట్‌ను మర్చిపోయి.. ట్రంప్ మాట్లాడేశారని పేర్కొన్నారు.

స్పందించిన భారత్.. సెర్గియో గోర్ వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. "వీవీఐపీ పర్యటనల విషయంలో నాయకుల బహిరంగ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లపై ముందస్తు చర్చలు ఉంటాయి. అది సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇక ఈ పర్యటన విషయానికొస్తే.. ఎప్పటినుంచో అనుసరిస్తున్న పద్ధతినే కమ్యూనికేట్ చేశాం" అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

## ఏలూరులో ఉపరాష్ట్రపతితో కలిసి కొత్తరకం పాప్‌కార్న్ సీడ్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం విశేషం. ఈ సంస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది మంది రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని, వేల ఎకరాల్లో పాప్‌కార్న్ సాగును ప్రోత్సహిస్తోంది. దేశంలోని అనేక మల్టీప్లెక్స్‌లు, సినిమా థియేటర్లకు పాప్‌కార్న్ సరఫరా చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. నాన్-జీఎంవో వంటి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఏపీ రైతులకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నూతన ఆవిష్కరణ స్థానిక రైతులకు గొప్ప వరం కానుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీకి ఉపరాష్ట్రపతి.. స్వాగతం పలికిన నారా లోకేశ్

ఉపరాష్ట్రపతి లాంఛనంగా ఆవిష్కరిస్తారు. అనంతరం పాప్‌కార్న్ సాగు చేస్తున్న మొక్కజొన్న రైతులను సత్కరించనున్నారు. వ్యవసాయ రంగంలో ఇది ఒక ముఖ్యమైన ఆవిష్కరణగా భావిస్తున్నారు.

ఈ పర్యటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఏలూరుకు స్వాగతం పలకడం ఆనందంగా ఉందని తెలిపారు. "రైతుల కోసం ఆవిష్కరణలు, వారికి మరింత విలువను సృష్టించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు" అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్వయంగా కార్యక్రమ ప్రాంగణాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఉపరాష్ట్రపతి భద్రతా సిబ్బంది, ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, ఏలూరు రేంజ్ ఐజీపీ జీవీజీ అశోక్ కుమార్, ఏలూరు, కృష్ణా జిల్లాల ఎస్పీలతో కూడిన ఉన్నత స్థాయి బృందం అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్ సమావేశం నిర్వహించి భద్రతను సమీక్షించింది. ఉపరాష్ట్రపతి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ముసునూరుకు ప్రయాణమయ్యారు.

## ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన టంగుటూరి ప్రకాశం పంతులు

బ్రిటిష్ తుపాకులకు ఎదురు నిలిచి ఆంధ్ర కేసరిగా టంగుటూరి ప్రకాశం పంతులు పేరు గడించారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. టంగుటూరి జయంతి సందర్భంగా ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయనకు నివాళి అర్పించారు.

## తిరుపతిలో డ్రోన్ బ్యాటరీ తగిలి హోంమంత్రి అనితకు స్వల్పగాయం

పడిపోగా, దాంట్లోని బ్యాటరీ ఊడి, నేరుగా వేదికపై ఉన్న మంత్రి అనిత కుడిచేతిపై పడింది. ఈ అనూహ్య ఘటనతో అక్కడున్న అధికారులు, భద్రతా సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఎస్పీ సుబ్బరాయుడు, మంత్రి అనితకు ప్రథమ చికిత్స అందించి, గాయమైన చేతికి బ్యాండేజ్ వేశారు.అయితే, చేతికి గాయమైనప్పటికీ మంత్రి అనిత బ్యాండేజ్‌తోనే తన ప్రసంగాన్ని పూర్తి చేశారు. గాయం తీవ్రమైనది కాకపోవడంతో అధికారులు, పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు.

ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, ప్రమాదానికి కారణమైన డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సాంకేతిక లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందా, లేక నిర్వాహకుల నిర్లక్ష్యం కారణమా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన నేపథ్యంలో వీఐపీల భద్రత, కార్యక్రమాల్లో డ్రోన్ల వినియోగంపై ఉన్న నిబంధనలను సమీక్షించనున్నట్లు తెలుస్తోంది.

## 2047 నాటికి విశ్వగురుగా భారత్

వికసిత ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర ఆలోచన పథంలో యువత ముందుకు సాగాలని, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ విజ్ఞప్తి చేశారు. సొంత వనరులు సమకూర్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రజలకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు ఉండాలని, తదనుగుణంగా ప్రజల్లో మార్పు రావాలన్నారు. మధ్యాహ్నం జరిగిన సెషన్‌లో లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగించారు. విద్య, వ్యాపార రంగాల్లో ప్రతిభ కనబర్చిన కార్తిక్, సిద్ధార్థ, విన్నకోట వేణు, రితీష్, దుర్గా ప్రసాద్‌లను సన్మానించారు. భాజపా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, నాగోతు రమేష్ నాయుడు, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ బీచ్‌లో యువకుల గల్లంతు..

తెలుసుకున్నారు. గల్లంతైన యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను తక్షణమే ముమ్మరం చేయాలని ఆదేశించారు. గజ ఈతగాళ్లు, ప్రత్యేక రెస్క్యూ బృందాలతో పాటు మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డ్, స్థానిక మత్స్యకారుల సహాయాన్ని కూడా తీసుకోవాలని సూచించారు.

అసలేం జరిగిందంటే..

కాకినాడ గ్రామీణ మండలం సూర్యారావుపేట పరిధిలోని ఎన్టీఆర్ బీచ్ వద్ద ఆదివారం సాయంత్రం ఈ దుర్ఘటన జరిగింది. చీడిగ గ్రామానికి చెందిన కవల సోదరులు అనసూరి వీరబాబు, శ్రీగణేశ్ సాయిరామ్.. తమ స్నేహితులైన పడాల యువకిశోర్ (ఇంద్రపాలెం), కాదా ఆదిత్య వెంకట సందీప్ కుమార్‌తో కలిసి సముద్ర స్నానానికి వెళ్లారు. వీరంతా స్నానం చేస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద కెరటం వీరబాబు, యువకిశోర్‌ను సముద్రంలోకి లాక్కెళ్లింది.ప్రమాదాన్ని గమనించిన బీటెక్ విద్యార్థి శ్రీగణేశ్ సాయిరామ్, మరో ఇంటర్ విద్యార్థి సందీప్ కుమార్ సురక్షితంగా బయటపడ్డారు. వారిని స్థానికులు హుటాహుటిన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు. గల్లంతైన వారిలో ఒకరు కవల సోదరుడు కావడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.ప్రస్తుతం పోలీసులు, సహాయక బృందాలు సముద్రంలో గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బాధితుల కుటుంబాలకు అండుబాటులో ఉండి, వారికి ధైర్యం చెప్పాలని,

## వెలుగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ 31న నెరవేరబోతోంది

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం పట్టణం, ఆగస్టు 24)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో జవహర్ నగర్‌లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల ఈ ప్రాంత ప్రజల కల అయిన వెలుగొండ ప్రాజెక్టు పూర్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దయతో ఈ నెల 31వ తేదీన ప్రాజెక్టు ప్రారంభోత్సవం కానున్నదని ఈ ప్రాంత ప్రజలు మునుపెన్నడూ లేనంత సంతోషంగా ఉన్నారని ఆ పండుగను నియోజకవర్గంలోని ప్రజలు అందరూ ఆ బహిరంగ సభకు విచ్చేసి ఆ మధుర ఘట్టాన్ని తిలకించాలని పిలుపునిచ్చారు. వెలిగొండ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి సంఘీభావంగా మంగళవారం మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డు నుంచి శ్రీ అల్లూరు పోలేరమ్మ దేవస్థానం వరకు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిస్తున్నామని ఈ ర్యాలీకి నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు స్వచ్ఛందంగా తమ ట్రాక్టర్లతో ఉదయం 10 గంటలకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధితులకు త్వరితగతిన న్యాయం

### అందించాలన్నదే మీ కోసం లక్ష్యం
### మార్కాపురం ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా
### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 35 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 24)

బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలన్నదే మీ కోసం లక్ష్యం అని మార్కాపురం ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా అన్నారు. సోమవారం మార్కాపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని మార్కాపురం అడిషనల్ ఎస్పీ, ఓఎస్‌డి (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా, పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారులతో పోలీస్ అధికారులు ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను విని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగ సంబంధిత, ఆన్‌లైన్ మోసాలు, భూ వివాదాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఫిర్యాదిదారులు స్వేచ్ఛగా విన్నవించారు. ఫిర్యాదిదారుల సమస్యలను సవివరంగా విని, సానుకూలంగా స్పందించిన అధికారులు చట్టపరమైన విధానాల ద్వారా త్వరితగతిన న్యాయం అందిస్తామని భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో అధికారులు మాట్లాడి,ల ప్రతి ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేపట్టి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. "మీకోసం" కార్యక్రమం ద్వారా అందిన ఫిర్యాదుల పై ఎలాంటి అలసత్వం, జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోపు విచారణ పూర్తి చేసి పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయానికి వ్యక్తిగతంగా హాజరుకాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీసు స్టేషన్‌లు, సర్కిల్ కార్యాలయాలు లేదా సబ్ డివిజన్ కార్యాలయాల ద్వారా కూడా అందజేయవచ్చున్నారు. మొత్తంగా మీ కోసం కార్యక్రమానికి 35 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదాలు, చీటింగ్, కుటుంబ కలహాలు, అత్తింటి వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పి యు నాగరాజు, పామూరు సిఐ వినోద్ కుమార్, గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కాపురం డివిజన్లో 2776 పోలింగ్ కేంద్రాలు

### రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా జాబితా ప్రకటించిన డిడిఓ




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 24)

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మార్కాపురం డివిజన్ పరిధిలోని 271 గ్రామపంచాయతీలలో 2776 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డిడిఓ) డాక్టర్ పి సుజాత తెలిపారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రకటించినట్లు ఆమె తెలిపారు. డివిజన్ పరిధిలో మొత్తం 5,47,752 మంది ఓటర్లు ఉన్నారని వారిలో పురుషులు 2,76,511 మంది, మహిళలు 2,71,214 మంది, ఇతరులు 27 మంది, ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు సూచనలు ఉంటే ఎన్నికల నిబంధనల మేరకు తెలియజేయవచ్చని డిడిఓ సూచించారు.

మొత్తం ఓటర్లు 5,47,752, పురుషులు 2,76,511, మహిళలు 2,71,214, ఇతరులు 27 మంది ఉన్నట్లు తెలిపారు.

## ఏఈ నూకరాజు కుటుంబ ఘటన పై అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు పి వి కృష్ణారావు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 24)



నూకరాజు కుటుంబానికి సంబంధించిన విషాద ఘటన పై వెలువడుతున్న వివిధ ఆరోపణలు, అనుమానాల నేపథ్యంలో ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను పోలీసు అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ మార్కాపురం జిల్లా అధ్యక్షుడు పివి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం మార్కాపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించి, ఘటనకు సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఘటనకు ముందు జరిగిన పరిణామాలు, సంబంధిత వ్యక్తుల మధ్య ఉన్న పరిచయాలు, ఫోన్ కాల్స్, సందేశాలు, సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించి పూర్తి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. అలాగే ఈ వ్యవహారంలో "లవ్ జిహాద్" కోణంలో ఆరోపణలు ఎందుకు వస్తున్నాయి, వాటిలో వాస్తవం ఎంతవరకు ఉంది అనే అంశాన్ని కూడా చట్టపరమైన పరిధిలో పోలీసులు పరిశీలించాలని తెలిపారు. ఎవరిపైనా ముందస్తుగా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని, అయితే ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించడం ద్వారా వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సంబంధిత వ్యక్తుల పాత్ర, గతంలో ఏవైనా ఫిర్యాదులు లేదా వివాదాలు ఉన్నాయా, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశాలను కూడా అధికారులు పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వంలో ఉన్న భారతీయ జనతా పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు వాస్తవాలు తెలియజేసే విధంగా పోలీసు అధికారులు అన్ని అంశాలను చట్టప్రకారం పరిశీలిస్తారని భావిస్తున్నామన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా, ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చేలా పోలీసుశాఖ చేపట్టే చర్యలకు బీజేపీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్ యాదవ్, అశోక్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు భాదరయ్య గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులు వడ్డిపాటి వెంకటేష్, లక్ష్మి, యువ మోర్చా నాయకులు జివి రెడ్డి, మల్లెల గోమ్స్, కమల్, ఆంజనేయులురెడ్డి, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

25.08.26 మంగళవారం


## కందుల విగ్నేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 24)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి 12 గంటలకు మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్‌లోని ఎమ్మెల్యే నివాసం వద్ద పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేష్‌రెడ్డికి షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శాలువాకప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున ఆధ్వర్యంలో చేయించిన భారీ కేక్‌ను విగ్నేష్‌రెడ్డి కట్ చేసి అందిరికి తినిపించారు. ఈ సందర్భంగా మహమ్మద్, రబ్బాని, రఫి, పలువురు యువత ఆయనకు శుభాకాంక్షలు చెప్పి అభినందనలు తెలియజేశారు.

## వెలిగొండ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పై మంత్రులతో సమీక్ష




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 24)

వెలిగొండ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పై సోమవారం సాయంత్రం మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో మంత్రులు డిఎస్ బీవీ స్వామి, గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెలుగొండ ప్రారంభోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేశాం, వెలిగొండ పూర్తి చేశామన్నారు. (తరువాయి 4లో...)

# చంద్రబాబుతో భూములు సశ్యశ్యామలం

### మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 24)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో మార్కాపురం జిల్లాలోని భూములు సశ్యశ్యామలం కానున్నాయని రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం పీసీపల్లి మండలంలో ట్రాక్టర్ల ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం పీసీపల్లిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత పాలకులు వెలిగొండ విషయంలో ప్రజలను మోసం చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలిగొండ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు మంత్రి నిమ్మల రామానాయుడును సొరంగంలో ఉంచి పనులు పూర్తి చేయించిన చరిత్ర చంద్రబాబుదన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు యుద్ధప్రాతిపదికన ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ కింద నిధులు విడుదల చేసి ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలు విడుదల చేసేందుకు శ్రీకారం చుడుతున్నారన్నారు. పార్టీలకు అతీతంగా రైతన్నలు ఈ బృహత్తర కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. కనిగిరిని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాను 5 హామీలు కనిగిరి ప్రాంత ప్రజలకు ఇచ్చానని, వాటిలో వెలిగొండ కూడా ఒకటన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కనిగిరి నియోజకవర్గంలోని భూములన్నీ సాగులోకి వస్తాయన్నారు. పీసీపల్లి మండలం వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో రాదని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిని ఒప్పించి వెలిగొండ ప్రాజెక్టు ద్వారా మేజర్ ఇరిగేషన్ చెరువులకు నీటిని నింపి తద్వారా భూములకు సాగునీరు తెస్తానన్నారు. బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటి నిర్మాణానికి భూమి పూజ వచ్చే నెలలో యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రానున్నారన్నారు. ప్రజలకిచ్చిన ప్రధాన హామీలన్నీ పూర్తి చేస్తున్నామన్నారు. ఇంటింటికి కుళాయి ద్వారా సాగర్ నీరు అందించి కనిగిరి ప్రాంత ప్రజలకు ఫ్లోరైడ్ బారి నుండి రక్షిస్తానన్నారు. మొదట ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర (తరువాయి 4లో...)






## రీ సర్వే సంబంధిత విషయాలను పరిష్కరించాలి

### రెవిన్యూ చీఫ్ సెక్రటరి జయలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

మండల రెవెన్యూ అధికారి, సర్వేయర్, వీఆర్వోలు కలిసి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి రి సర్వే సంబంధిత విషయాలను పరిష్కరించాలని రెవిన్యూ చీఫ్ సెక్రటరి జయలక్ష్మి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా భూముల రీ సర్వే, పట్టాదారుపాస పుస్తకాలు, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కనీసం రోజుకి మూడు గంటలైనా రి సర్వే పై దృష్టి సారించాలన్నారు. 444, 445 జీవోలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వం తీసుకొస్తున్న జీవోలపై మరియు సర్కులర్లపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. జీవోలకు సంబంధించి మరియు సర్కులర్లకు సంబంధించి ఒక బౌండు బుక్కును ఏర్పాటు చేసుకొని విధిగా తమ వద్ద ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. భూములు రిసర్వే ప్రక్రియలో కొత్త కొత్త నిబంధనలు జోడించడం జరిగిందని వాటిని అనువదించుకొని పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి లేదా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని విధిగా అర్జీదారునితో చర్చించి వారి సంతృప్తి స్థాయిని పెంచాలని ఆమె అన్నారు.

అర్జీ దారునితో కనీసం రెండుసార్లైనా మాట్లాడవలసి ఉంటుందన్నారు. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు అర్జీదారులతో మాట్లాడవలసి ఉంటుందన్నారు. జిల్లాలో పిజిఆర్ఎస్ సక్రమంగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు దీని పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. మండల రెవెన్యూ అధికారుల చేత పలు ప్రశ్నలు సంధించి వారి నుండి జవాబులు రాబట్టారు. ప్రతి పిటిషన్ మీద ప్రత్యేక దృష్టి కనపరిచి సకాలంలో పరిష్కరించాలన్నారు. ఆర్ఓఆర్ సర్వీస్ మార్పులను ఎప్పటికప్పుడు గమనించాలని ఆమె కోరారు. మండల రెవెన్యూ అధికారులు (తరువాయి 4లో...)

## వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో పండుగలా కందుల విజ్ఞేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్న యువనేత
### అభిమాన జనసందోహం.. అభినందనల వెల్లువతో
### కోలాహలంగా అనిల్ నివాసం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, వర్ధమాన యువనేత కందుల విజ్ఞేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్ నివాసంలో అత్యంత ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జన్మదిన ఉత్సవాలు పండగ వాతావరణాన్ని తలపించాయి. ఈ కార్యక్రమానికి కందుల విజ్ఞేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభిమానుల జయజయధ్వానాల మధ్య ఆయన భారీ జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుంచేపల్లి మాజీ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, దేవిడ్, వరికుంట్ల నిరంజన్ ముఖ్యనేత విజ్ఞేష్‌రెడ్డిని ఆశీర్వదించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో నియోజకవర్గానికి

## రెవెన్యూ గ్రీవెన్స్ అర్జీల నమోదు సమయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం

### సీసీఎల్ఏ అధికారిణి జి జయలక్ష్మి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 24)

రెవెన్యూ గ్రీవెన్స్ అర్జీల నమోదు సమయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరమని సీసీఎల్ఏ అధికారిణి జి జయలక్ష్మి చెప్పారు. ముఖ్యంగా రెవిన్యూయేతర సమస్యలను రెవెన్యూ విభాగంలో నమోదు చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. సర్వే సెటిల్మెంట్స్, ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ రోణంకి కూర్మనాథ్‌తో కలిసి సోమవారం జిల్లాకు వచ్చిన ఆమె కలెక్టరేట్‌లో జరుగుతున్న ' మీకోసం ' కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ పి రాజాబాబుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వచ్చిన ప్రజలకు అర్జీలు రాసి పెట్టడంలో చేస్తున్న సహాయం, వాటిని ఆన్లైన్ చేస్తున్న తీరును జయలక్ష్మి స్వయంగా పరిశీలించారు. కాగా, ఈ మొత్తం ప్రక్రియను, అర్జీలను పరిష్కరిస్తున్న విధానాన్ని కలెక్టర్ వివరించారు. ఒకే అంశంపై రెండు, మూడుసార్లు వచ్చిన అర్జీలను గుర్తించేలా ప్రత్యేక ఏర్పాటు చేశామని, వాటి పరిష్కారానికి కూడా అర్జీదారులను కలెక్టరేటుకు పిలిపించి మాట్లాడుతున్నామని చెప్పారు. ఆన్ లైన్ లో రెవెన్యూయేతర అర్జీలను కూడా రెవెన్యూ కేటగిరీలో ప్రజలు సమర్పిస్తున్నారని, ఫలితంగా రెవెన్యూ అర్జీల సంఖ్య, అసంతృప్తిస్థాయి పెరుగుతోందని వివరించారు. దీనిపై సీసీఎల్ఏ స్పందిస్తూ రాష్ట్రస్థాయిలో ఈ పరిణామంపై దృష్టి సారిస్తామన్నారు. వ్యక్తిగతంగా సమర్పించే అర్జీలను ఆన్లైన్ చేసే సమయంలో ఇలాంటి సమస్య తలెత్తకుండా పరిశీలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకోసం ఒక అధికారిని నియమించాలని చెప్పారు. ' మీసే', 'స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డు' స్థాయిలో అందాల్సిన సేవల కోసం కూడా ప్రజలు 'మీకోసం' కార్యక్రమానికి వస్తున్నట్లు అధికారులు ఈ సందర్భంగా జయలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లారు. ఇలాంటి అర్జీల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైతే గ్రీవెన్స్ రోజున కలెక్టరేట్లో ' మీసేవ ' కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరుకు ఆమె సూచించారు. సమస్యల పరిష్కారం (తరువాయి 4లో...)



# చంద్రబాబుతో భూములు సశ్యశ్యామలం

ఆధ్వర్యంలో కనిగిరిలోని కొత్తూరు వద్ద గల ఆంజనేయస్వామి ఆలయం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పీసీపల్లి మండలం గంగమ్మ ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. గంగమ్మ ఆలయంలో మంత్రి డోలా, ఎమ్మెల్యే ఉగ్రలు గంగమ్మ తల్లికి పొంగళ్ళు పెట్టి వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల విజయవంతం కావాలని తల్లిని మొక్కుకున్నట్లు వారు తెలిపారు. గంగమ్మ తల్లికి పొంగళ్ళు చెల్లించి అనంతరం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏనుగంటి శ్రీనివాసులు, కొండా కృష్ణారెడ్డి, కీలం ఇంద్రభూపాల్‌రెడ్డి, ఫిరోజ్, మండల నాయకులు పువ్వాడి నాగరాజు, నాగోతు శ్రీనివాసులు, సానికొమ్ము విజయభాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.







# వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో పండుగలా కందుల విఘ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చెందిన పలువురు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువనేత కందుల విగ్నేష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోళ్ళ శ్రీను, షేక్ షహనాజ్ బేగం, ముక్కెర కిరణ్ మై, షేక్ ఖాదర్ బాషా, ముల్లా అబ్బాస్, అహమ్మద్, గిద్దలూరు శ్రీకాంత్, మస్తాన్, కొండలు తదితరులు పాల్గొని యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.











## రెవెన్యూ గ్రీవెన్స్ ఆర్జీల నమోదు సమయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం



కోసం వచ్చే అర్జీదారులకు అవసరమైన సహాయం అందించి, సంబంధిత శాఖకు సదరు అర్జీ వెళ్లేలా చూడడం ద్వారా సత్వర పరిష్కారం లభించి అర్జీదారులలో సంతృప్తి పెరుగుతుందన్నారు. రెవెన్యూ శాఖ పై కూడా ఒత్తిడి తగ్గుతుందని, వాస్తవ సమస్యల పరిష్కారంలో నాణ్యత పెరుగుతుందన్నారు. రెవెన్యూ అర్జీల పరిష్కారంలో సాంకేతిక సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో పి వి రమణ, సబ్ కలెక్టర్ డి హిమవంశీ, ఒంగోలు, అద్దంకి ఆర్డీఓలు చంద్రశేఖర్ నాయుడు, విజయ జ్యోతి కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, జెడ్పి సీఈవో చిరంజీవి, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు సచివాలయాల జిల్లా నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజా మాథ్యూ, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రారంభోత్సవ ఏర్పాట్ల పై మంత్రులతో సమీక్ష




30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబే నేడు ప్రాజెక్టును ప్రారంభిస్తున్నారన్నారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారన్నారు. జగన్ గత 5 ఏళ్ళు అబద్ధాలతో ప్రజలను మోసం చేయడం తప్ప జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. వెలిగొండ ప్రారంభోత్సవానికి ఊరు, వాడ వెల్లువలా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, మార్కాపురం ఓఎస్‌డి నవజ్యోతి మిశ్రా, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, డాక్టర్ ఉగ్ర, ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే సంబంధిత విషయాలను పరిష్కరించాలి

వారి లాగిన్స్‌లలో ఎక్కువ రోజులు పిటిషన్లు ఉంచుకోకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే సెటిల్మెంట్స్, ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ రోనంకి కూర్మనాద్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప"

## ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ సెంటర్ దేశానికే ఆదర్శంగా నిలవనుంది

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 24)** యువతలోని సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందించి, ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ సెంటర్



దేశానికే ఆదర్శంగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావనతో కలిసి అధికారులతో సమావేశమై నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం వద్ద నూతనంగా నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప" నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్ట్అప్" అనే ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఈ కేంద్రాన్ని రూపొందిస్తున్నామన్నారు. యువతలో కొత్త ఆలోచనలను ప్రోత్సహించడం, వాటిని వ్యాపార అవకాశాలుగా మలచేందుకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం, సహకారం అందించడం కేంద్రం ప్రధాన ఉద్దేశమన్నారు. స్టార్ట్ అప్ కడప నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రస్తుతం తుది మెరుగులు, ఉద్యానవన, సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో కడప నగర పాలక సంస్థ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ కుమార్, కాంట్రాక్టర్లు, ప్రాజెక్టు రూపకర్తలు, ఏడీపీ యంగ్ ప్రొఫెషనల్స్, తదితరులు పాల్గొన్నారు.

# మైదుకూరులో 19 ఏళ్ల యువతి అదృశ్యం

## అర్బన్ సీఐ రమణారెడ్డికి నానమ్మ ఫిర్యాదు

**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 24)**

మైదుకూరు పట్టణ పరిధిలోని పాత కోర్టు వెనుక వైపు నివాసముంటున్న కందుకూరు సమీర అనే యువతి సోమవారం మధ్యాహ్నం నుండి అదృశ్యమైనట్లు ఆమె నానమ్మ కందుకూరు కొండమ్మ అర్బన్ సీఐ రమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు 10వ తరగతి చదివిన సమీర సోమవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో అన్నం తింటానని చెప్పి, ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధువులు మైదుకూరు, పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దువ్వూరు మండలం పెద్ద జొన్నాపురం గ్రామానికి చెందిన డి బాల మునెయ్య అనే యువకుడిపై అనుమానం ఉన్నట్లు బాధితురాలి నానమ్మ సీఐ రమణారెడ్డికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అదృశ్యమైన యువతి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడతామని సీఐ తెలిపారు.

## ఏఈ నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని జగ్గంపేట ఏఎస్ఐకి బిజేపీ నేతల వినతి

### కేసులో తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, జగ్గంపేట, ఆగస్టు 24)**



ఏఈ నూకరాజు ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితుల పై సమగ్ర విచారణ జరిపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ జగ్గంపేట ఏఎస్ఐకి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండల ప్రెసిడెంట్ పల్లా రాము, సెక్రెటరీ పోతంశెట్టి రమ్య, జనరల్ సెక్రెటరీ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులను కలిసి తమ డిమాండ్లను వివరించారు. సాధిక్ ఖాన్ కారణంగా నూకరాజు ఆత్మహత్య చేసుకున్నారనే ఆరోపణల పై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఘటనకు బాధ్యులెవరైనా ఉంటే ఆధారాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేసులో ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే దర్యాప్తు చేపట్టి నూకరాజు కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచి, న్యాయం జరిగే వరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఏఎస్ఐని కోరారు.

## వెలుగొండ నీటి విడుదల సందర్భంగా ఘనంగా భారీ బైక్ ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల







(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 24)

వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల సందర్భంగా గిద్దలూరు పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీరు విడుదల కావడం గిద్దలూరు నియోజకవర్గ రైతులు, ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయమని నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల పేరిట స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రైతుల పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. వెలుగొండ ప్రాజెక్టు నీటితో గిద్దలూరు నియోజకవర్గంలో వ్యవసాయం అభివృద్ధి చెంది, రైతుల జీవితాల్లో మరింత సంతోషం, సుభిక్షం నెలకొనాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ బైక్ ర్యాలీలో కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి దేవస్థానానికి చేరుకుని స్వామి వారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పై ఏపీఎన్‌జీజీవో నాయకులకు ఏపీ కాంట్రాక్ట్ జేఏసీ వినతి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ భద్రత మరియు న్యాయమైన డిమాండ్లపై ఏపీ కాంట్రాక్టు జేఏసీ కార్యాచరణలో భాగంగా సోమవారం ఒంగోలులో ఏపీఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షుడు సీఎంఆర్ శరత్ బాబు, జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణరెడ్డి, ఏపీజీఎన్ఏ జిల్లా కార్యదర్శి కె మంజేష్‌ని ఏపీ కాంట్రాక్టు జేఏసీ ప్రతినిధులు కలిసి సమస్యలను వివరించారు. ఏపీజీసీఎన్ఏ స్టేట్ ప్రెసిడెంట్ సుమన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల ప్రధాన సమస్యలు, ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్, న్యాయమైన డిమాండ్ల పై చేపట్టబోయే జేఏసి కార్యాచరణ గురించి నాయకులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, సానుకూలంగా స్పందించి, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ స్టేట్ జోనల్ కోఆర్డినేటర్ యం చిన్న కాసయ్య , ఏపీజీసీనా డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ మాధవరావు, బాలాజీ, బి ప్రియదర్శిని, నాగలక్ష్మి, మంత్రునాయక్, వెంకటరావు, వివిధ పారా మెడికల్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల హక్కులు, ఉద్యోగ భద్రత, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని ఏపీ కాంట్రాక్టు జేఏసీ ప్రతినిధులు తెలిపారు.

# 27న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

ఈ నెల 27వ తేదీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒంగోలులో ఉదయం 10 గంటలకు నిర్వహించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ సెల్ అధ్యక్షులు జివివిఎస్ కమలాకర్, రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ చైర్మన్ వినయ్ నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నట్లు సైదా తెలిపారు ఈ సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ సెల్, జిల్లా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ శాఖల కార్యవర్గాల నిర్మాణం పై వారు దిశ నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యల పై, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థుల పోటీ పై చర్చించి నిర్ణయించడం జరుగుతుందని, సిడబ్ల్యూసి నిర్ణయం అక్టోబర్ 31వ తేదీ నాటికి బూస్థాయి కమిటీల వరకు పూర్తి చేయాలని, రాహుల్ గాంధీ చేపట్టిన ఛాత్రోంకి కుంజ్ కార్యక్రమానికి మద్దతుగా అన్ని కళాశాలలో యూనివర్సిటీలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని, అయోధ్య రామాలయం లో చందా చోరీ పై గ్రామస్థాయి వరకు ప్రచారం నిర్వహించాలని , అలాగే జిల్లాల నెలకొన్న తాగునీటి, సాగు సమస్య గురించి, నిత్యం పెరుగుతున్న ధరల గురించి, పొగాకు ధరలు క్షీణించడం గురించి తదితర రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని, వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని అర్హులందరికీ అందజేయాలని ఈ సమావేశంలో తీర్మానించడం జరుగుతుందని, ఆ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టేందుకు రూట్ మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని సైదా తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు (ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శు లు, కార్యదర్శులు), జిల్లా పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర ముఖ్య నాయకులు అందరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# రాబోయే కాలానికి కాబోయే నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి

### ఘనంగా విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, ఆగస్టు 24)

మార్కాపురం ఎమ్మెల్యే కందులనారాయణరెడ్డి తనయుడు యువ నేత విగ్నేష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండల కేంద్రమైన తర్లుపాడులో సోమవారం టిడిపి యువ నాయకుల ఆధ్వర్యంలో విగ్నేష్‌రెడ్డి తో కేక్ కటింగ్ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కొందరు సంయుక్తంగా మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తండ్రి గెలుపుకొరకు నియోజకవర్గమంతా కలియ తిరిగి స్టార్ క్యాంపియన్‌గా పేరు పొందడం జరిగిందన్నారు. దీంతో నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలోని యూత్‌తో మంచి స్నేహ సంబంధాలు ఏర్పరచుకొని తనకంటూ ఒక స్థానాన్ని యూత్ గుండెల్లో పదిలపరుచుకున్నాడన్నారు. యూత్‌తోనే కాక గ్రామాలలోని పెద్దలతో సాధారణమైన మనుషులతో మంచి పరిచయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రవర్తన కలిగిన విగ్నేష్‌రెడ్డిని ప్రతి ఒక్కరి నోట తండ్రికి తగ్గ తనయుడిగా మంచి పేరు ప్రతిష్టలు పొందడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలానికి కాబోయే నాయకుడు విగ్నేష్‌రెడ్డి అని ప్రతి ఒక్కరి మనసులోని మాట అన్నారు. మండలంలో యువనాయకుడు కదిలికతో యువత మొత్తం ఉర్రూతలూగుతూ మండల కేంద్రానికి అధిక సంఖ్యలో యువతతో పాటు అభిమానులు, శ్రేయోభిలాషులు చేరి కేక్ కటింగ్‌లో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని 13 గ్రామాల్లోని 15 మంది అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబిద్దారులు బుడ్డపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల మల్లికార్జునరావు కు రూ.67,266లు, కేతగుడిపి గ్రామానికి చెందిన మాటూరి రిహీత్‌కు రూ.48,524లు, వెలుగు ఏడుకొండలకు రూ.41,984లు, కలుజువ్వలపాడు గ్రామానికి చెందిన మేకల నాగార్జునకు రూ.89,511లు, జగన్నాథపురం గ్రామానికి చెందిన అల్లు సుజాతకు రూ.35000లు, చెన్నారెడ్డి పల్లె గ్రామానికి చెందిన భూమిరెడ్డి పిచ్చమ్మకు రూ.29,100లు, లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన పొందుగుల వెంకట లాస్యకు రూ.3,54,637లు, మంగళకుంట గ్రామానికి చెందిన రాచకొండ కాశివిశ్వనాథ్‌కు రూ.41,009లు, ఓబాయిపల్లి గ్రామానికి చెందిన తాను గుండాల శారదకు రూ.65,000లు, రోలుగుంపాడు గ్రామానికి చెందిన దూదేకుల మీరాబాయి రూ.63,734లు, తాడివారిపల్లి గ్రామానికి చెందిన కంచర్ల వీరయ్యకు రూ.28,800లు, తుమ్మలచెరువు గ్రామానికి చెందిన గంటా లక్ష్మీదేవికి రూ.42,983లు, ఉమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాడి మోక్ష రితికేష్‌రెడ్డికి రూ.33,501లు, తర్లుపాడు గ్రామానికి చెందిన నేరేళ్ల మల్లికార్జునరావు కు రూ.70,000, తర్లుపాడు గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రహీం కు రూ.53,376లు మొత్తం రూ.10,64,506ల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఉడుముల చిన్నపరెడ్డి, పిగోపీనాథ్ చౌదరి, తానుగుండాల వెంకటేశ్వరరెడ్డి(గిడ్డాలు), రావికపిల్ అరుణ్ రెడ్డి, నంబుల లక్ష్మయ్య, మేకల చిన్నఅచ్చిరెడ్డి, మేకల వెంకట్, గౌతకట్ల సుబ్బయ్య, కోలగట్ల కాశీశ్వరరెడ్డి, ఈర్ల వెంకయ్య, కాలంగి శ్రీనివాసులు, వి వెంకటరెడ్డి, కోలగట్ల గంగాధరరెడ్డి, కుందదురు చిన్నకాశిరెడ్డి, దొడ్డ సుబ్బారెడ్డి, ఎస్ కె చిన్నఖాసీంవలి, ఎస్ కె మహబూబ్ భాషా, రిటైర్డ్ ఆర్మీ, ఈర్ల పెద్ద కాశయ్య, గోషపాతుల దాసు, పి జాన్‌బెనియన్, రాజారపు తిరుపతయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిసెంబరులో టిడ్కో ఇళ్ల పంపిణీ మంత్రి గొట్టిపాటి రవికుమార్







(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 24)

మున్సిపాలిటీలోని శింగరకొండ వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహ సముదాయాలను డిసెంబరు నాటికి లబ్ధిదారులకు అందజేస్తామని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సోమవారం టిడ్కో గృహ సముదాయంలో రూ.9.70 కోట్లతో చేపట్టనున్న మౌలిక వసతుల పనులకు ఆయన భూమిపూజ చేశారు. అలాగే రూ.5.10 కోట్ల అమృత్ 2.0 నిధులతో ఊరచెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 960కి పైగా ఇళ్లున్న టిడ్కో సముదాయంలో వ్యర్థజలాల శుద్ధి ప్లాంట్, రెండు లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్, ప్రహరీ, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యుత్ సమస్యలు లేకుండా రూ.4.50 కోట్లతో ప్రత్యేక సబ్‌స్టేషన్ నిర్మిస్తున్నామన్నారు. పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఊరచెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్‌లు, పచ్చదనం, పూల మొక్కలతో పార్కులను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. అద్దంకి పట్టణాన్ని ఆధునికంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మేకల విషయంలో వివాదం మహిళ పై దాడి చేసిన వారి పై కేసు నమోదు

### సీఐ రమణారెడ్డి

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 24)

మేకలు పైరు మేశాయనే కారణంతో మహిళ పై దాడికి పాల్పడిన వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డి తెలిపారు. బాధితురాలు చప్పిడి ఆదిలక్ష్మి తెలిపిన వివరాల మేరకు మైదుకూరు మండలం ఉస్తలవరం గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి మేకలు ఆగస్టు 17న అంగంపల్లె వద్ద ఉన్న కలం దొడ్డిలోకి వెళ్లాయన్న సమాచారంతో చూసేందుకు వెళ్లింది. తిరిగి వస్తుండగా హేమలత, రాజ, శ్రీనిధి, వెంకటసుబ్బమ్మ, చిన్న అనే వ్యక్తులు ఆమెను అడ్డుకుని బూతులు తిడుతూ, జుట్టు పట్టుకుని కిందపడేసి కాళ్లతో, చేతులతో తీవ్రంగా కొట్టారు. ఆమెను విడిపించేందుకు వచ్చిన చిన్నమ్మ కత్తి సుహాసిని పై కూడా వారు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమణారెడ్డి తెలిపారు. దాడికి పాల్పడిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.



# భవిష్యత్తులో అండగా ఉంటాం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 24)

మండల పరిధిలోని కరేడు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా బాధపడుతున్న, సుదీర్ఘకాలం కరేడు పంచాయతీ ఆఫీసులో పనిచేసిన పాకల గోపిని పలకరించి ఆరోగ్య సమాచారం తెలుసుకుని, త్వరగా కోలుకోగలవని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేసి.. భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని భరోసాని ఇచ్చిన వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి. వారితోపాటు పరామర్శించిన వారిలో కరేడు గ్రామ అధ్యక్షులు రామాల కృష్ణారెడ్డి, పీతా రామకృష్ణ, పోలుబోయిన భాస్కర్, గొల్ల పోతు నాంచార్లు, అప్పాడి బాలసుబ్రమణ్యం, కరేటి కోటేశ్వరరావు, చాపల కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## పీజీఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నిర్దేశిత సమయంలో, నాణ్యతతో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 24)**

ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారం నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంపొందించేలా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా తో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించి, వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో పెండెన్సీ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అలా పరిష్కరించి నప్పుడే ప్రజల్లో అర్జీల పరిష్కారం పట్ల నమ్మకం కలుగుతుందన్నారు. జాప్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ.. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీ తిరిగి ఓపెన్ కాకుండా సంబంధిత అధికారి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో సంబంధిత అధికారి, ఫిర్యాదు దారులకు సరైన విధంగా స్పష్టంగా సమాధానం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు రంగస్వామి, జాన్ ఇర్విన్, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, జిల్లా స్థాయి అధికారులు, తదతరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో డిపో మేనేజర్ ఆకస్మిక తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, ఆగస్టు 24)**

కొరిశపాడు మండలం మేదరమెట్ల ఆర్టీసీ బస్టాండ్‌ను సోమవారం డిపో మేనేజర్ మహబూబి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. బస్టాండ్ ఆవరణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మరుగుదొడ్ల సమస్యను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమమే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమని, సంస్థను లాభాలతో పాటు అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నామని డిపో మేనేజర్ మహబూబి పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వ 2 ఏళ్ల సంక్షేమం

**అభివృద్ధి పై బద్వేలులో మంచూరు సూర్యనారాయణరెడ్డి ఇంటింటి ప్రచారం**

**అశోక్ నగర్ లో సూర్యనారాయణరెడ్డికి బ్రహ్మరథం పట్టిన వార్డు ప్రజలు**

**టిడిపి నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించిన యాదాళ్ల కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు**

**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఆగస్టు 24)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజా బాట పట్టించేందుకు బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి విస్తృత ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు, అశోక్ నగర్, దూదేకుల వీధిలో "2 ఏళ్ల కూటమి ప్రభుత్వం–సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోకి విచ్చేసిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి కి టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా బాణాసంచ కాల్చుతూ మేళతాళాలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. వార్డు వాసి, టిడిపి నాయకుడు రామభూపాల్ రెడ్డి గజమాల వేసి, భారీగా బాణాసంచా కాల్చి సూర్యనారాయణ రెడ్డికి ఘనంగా ఆహ్వానం పలికారు. వార్డు పర్యటనలో భాగంగా పలువురు ప్రముఖులకు, వార్డు పెద్దలకు ప్రత్యేక సత్కారాలు జరిగాయి. అలాగే యాదాల కృష్ణమూర్తి, నాగేశ్వరరావు సహా పలువురిని సూర్యనారాయణరెడ్డి, డాక్టర్ రాజశేఖర్‌కి టిడిపి నాయకులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, కెవి సుబ్బారావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, వడ్లపూడి నాగభూషణం జిల్లా ప్రధాన కార్యదర్శి సివి నాగేశ్వరరావు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా, కొత్తపు మునిరెడ్డి కొంకుల రాంబాబు, మాచుపల్లి కృష్ణారెడ్డి, పల్లె సుబ్బారెడ్డి, మాచుపల్లి లక్ష్మీదేవిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన విప్లవాత్మక సంక్షేమ ఫలాలను వివరించిన ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. వార్డు ప్రజలు తమ దృష్టికి తెచ్చిన పలు సమస్యల పై తక్షణమే స్పందించిన ఆయన, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. బద్వేలు నియోజకవర్గంలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు పివిఎన్ ప్రసాద్, కేవి సుబ్బారావు, పరిటాల వెంకట సుబ్బయ్య, వడ్లపూటి నాగభూషణం, బెస్తమల్ల సునీల్ కుమార్, వల్లంకొండు సూర్యనారాయణ, శ్రీనివాసులు, దర్శ వెంకటసుబ్బయ్య, తోపాటు స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.









# ప్రజా ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం అందేలా చేయాలి

**ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 74 ఫిర్యాదులు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సోమవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం)ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. పిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ ఆయా ఫిర్యాదుల పై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి మీ కోసం కార్యక్రమంలో వచ్చే ప్రతి అర్జీ పట్ల






ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఫిర్యాదు చేయడానికి వచ్చే వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారి సమస్యలను ప్రత్యేకంగా పరిశీలనలోకి తీసుకొని, సంఘటన స్థలాలను సందర్శించి చట్టప్రకారం సత్వర న్యాయం అందించాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను సమీపంలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్‌డివిజన్ కార్యాలయాల్లో కూడా అందజేయవచ్చని తెలిపారు. మొత్తంగా మీకోసం కార్యక్రమానికి 74 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సివిల్, భూ, ఆర్థిక తగాదాలు, చీటింగ్, అత్తరింటి వేదింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, గుడ్లూరు సీఐ రమేష్, ప్యానెల్ అడ్వొకేట్ బి బాలాజీ సింగ్, సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐ యాస్మిన్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ వేడుకకు హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే విజయ్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

ఒంగోలులో కొరిశపాడు మండలం రాచపూడి గ్రామానికి చెందిన జాగర్లమూడి వీరాంజనేయులు నూతన గృహ ప్రవేశ వేడుకకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే విజయ్ కుమార్ హాజరై వీరాంజనేయులు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వాళ్లతో పాటు మద్దిపాడు మండల టీడీపీ సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్) పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి అభినందనలు

**ప్రకాశం జిల్లా ఔషధ నియంత్రణ జిల్లా అధికారిణి జ్యోతి**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

ప్రకాశం జిల్లా ఔషధ నియంత్రణ ఆఫీసులో ప్రకాశం జిల్లా డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్రకాశం జిల్లా నూతన నాయకత్వం ప్రకటించడం, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. దాని సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా ఔషధ నియంత్రణ అధికారిని జ్యోతి, ప్రకాశం జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ సురేష్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్‌రావు (చిన్న), ప్రధాన కార్యదర్శిగా పావులూరి శ్రీధర్ బాబు, కోశాధికారి కె సతీష్ ఎన్నికైన సందర్భంగా ముగ్గురికి అభినందనలు, శుభాకాంక్షలు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో హెచ్‌పిఆర్, హెచ్‌ఎఫ్‌ఆర్ చేసిన విధంగా ఓఎన్‌డిఎల్ఎస్ త్వరగా పూర్తి చేసే విధంగా అసోసియేషన్ వారు బాధ్యత తీసుకోవాలని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి జ్యోతి కోరారు. కొత్తగా ఎన్నికైన నాయకత్వాన్ని ది ప్రకాశం జిల్లా డ్రీలర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం పిఎజి కన్వెన్షన్ సెంటర్ జరిగిన జిల్లా నూతన కమిటీని రాష్ట్ర పరిశీలక బృందం ఇద్దరు రావడం జరిగింది. ప్రకాశం జిల్లా అడ్‌హక్ కమిటీ కన్వీనర్ కొల్లా మధు రెండు మూడు నెలలలో జరిగిన సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలు ఎన్నికల ఎన్నికల నిర్వహణ సంబంధించి అంశాలను మాట్లాడటం జరిగింది. ఎన్నికలు నిర్వహించిన లక్ష్మణ్ కుమార్‌రెడ్డి, కొల్లా మధు వారి ద్వారా జిల్లా అధ్యక్షుడిగా జి మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా పావులూరి శ్రీధర్ బాబు, కోశాధికారిగా కె సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించడం జరిగింది. ముగ్గురి చేత ఎన్నికల చైర్మన్ సిఎల్ కే లక్ష్మణ్ కుమార్‌రెడ్డి, ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగింది. రాష్ట్రాం నుంచి అబ్జర్వర్లుగా వచ్చిన ఇద్దరికీ సన్మానం చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర సదా వ్యవస్థాపక అధ్యక్షుడు డి క్రిష్ణారెడ్డి నూతన కమిటీకి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం ప్రణీత్, మాజీ అధ్యక్షులు పర్వతాలు, వెంకట బాలు, హోల్‌సేల్ అధ్యక్షులు అంకిరెడ్డి, కార్యదర్శి హారిక, రవి బాబు, రిటైల్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకారెడ్డి, కార్యదర్శి కూరపాటి వెంకట సత్యనారాయణ, కోశాధికారి ఏడుకొండలు, పిసిడి ప్రధాన కార్యదర్శి మాలంపాటి వెంకటరమణ, కోటిరెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలకు టాయిలెట్ క్లీనర్స్ పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 24)**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సోమవారం బాత్రూం క్లీనింగ్ కెమికల్స్ పంపిణీ చేశారు. పాఠశాలల పారిశుద్ధ్య చర్యలో భాగంగా టాయిలెట్ బౌల్ క్లీనర్స్, బాత్రూం క్లీనర్స్, శానిటైజర్స్ రూమ్ ఫ్రెషనర్స్ పంపిణీ చేస్తున్నట్లు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు వీరనారాయణ చెప్పారు. పాఠశాలల్లో టాయిలెట్స్ శుభ్రతకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు. 1

## అలగాయపాలెం ఎస్టి కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 24)
మండల పరిధిలోని కరేడు పంచాయతీ అలగాయపాలెం ఎస్టి కాలనీలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం గత రెండు సంవత్సరాలుగా నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం గురించి స్థానిక నాయకులు డోర్ టు డోర్ తిరుగుతూ ప్రజల సమస్యలు, కష్టసుఖాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు కొనసాగుతామని తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి (బిఎల్ఎ), వాయిల శీను, మల్లవరపు తిరుపతయ్య, మల్లవరపు సుబ్బారావు, మల్లవరపు పొట్టెమ్మ, మల్లవరపు చెంచమ్మ, మల్లవరపు జాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులకు ఆపన్నహస్తం రవికుమార్ సేవా తత్పరత అభినందనీయం

### సీనియర్ డాక్టర్ చంద్రహాసన్‌రెడ్డి






(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఆగస్టు 24)
అన్ని దానాల్లోకెల్లా అన్నదానం అత్యంత పవిత్రమైనదని, సమాజంలో దిక్కులేని అనాథ వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని బద్వేల్ గతంలో పనిచేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ, సీనియర్ డాక్టర్ వై చంద్రహాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎద్దుల ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెలుగు గంగ కాలనీ రోడ్డులో ఉన్న నిరాశ్రయుల వసతి గృహంలో (వృద్ధాశ్రమం) విశ్రాంత అటవీ అధికారి దివంగత ఎద్దుల వెంకటసుబ్బారెడ్డి 3వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన కుమారులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమంతో పాటు ఆశ్రమానికి పలు రకాల వితరణగా అందజేశారు. ఆశ్రమంలో నిరాశ్రయులైన వృద్ధులను సొంత మనుషుల్లా చేరదీసి, వారి బాగోగులు చూసుకుంటున్న ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ సేవలను డాక్టర్ చంద్రహాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వృద్ధులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వారికి అండగా నిలవడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ సేవా కార్యక్రమంలో ఎద్దుల పెద్దసుబ్బారెడ్డి, నడిపిసుబ్బారెడ్డి, చిన్నసుబ్బారెడ్డి, నందగోపాల్‌రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం వారి తండ్రి జ్ఞాపకార్థం వర్ధంతి రోజు అనాధ వృద్ధులను దృష్టిలో పెట్టుకొని వారికి రుచికరమైన అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం, డాక్టర్ చంద్రహాసన్‌రెడ్డి సేవలను ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ అభినందించారు. అనంతరం పెద్దాయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఘన నివాళులర్పించారు.

# దళితవాడల్లో వివక్షకు అంతమెప్పుడు? పుట్టుక నుంచి చావు వరకు సమస్యలే

రెండునెలల అధ్యయనంలో వెలుగుచూసిన వాస్తవాలు
మూడు నెలల్లో పరిష్కారం లేకుంటే 'చలో అమరావతి'
డిఎస్ఎంఎం జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు
కలెక్టరేట్ వద్ద మహాధర్నా.... డిఆర్ఓకు వినతిపత్రాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)
సామాజిక అసమానతలు ఏ ఒక్క దళితవాడకో, పల్లెకో పరిమితం కాలేదని.. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా పుట్టుక నుంచి మరణం వరకు దళితులు వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారని దళిత్ శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని దళితవాడల్లో నెలకొన్న సమస్యలను మరో మూడు నెలల్లో పరిష్కరించకపోతే డిసెంబరులో 'చలో అమరావతి' పేరుతో భారీ ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. గత రెండు నెలలుగా 'సామాజిక శంఖారావం' పేరుతో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, ఇతర ప్రజాసంఘాలు నిర్వహించిన అధ్యయన యాత్రలో గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశంలో స్వదేశీ పాలనకు 80 ఏళ్లు పూర్తయినా వాడవాడలా, పల్లెపల్లెలో సామాజిక అసమానతలు కొనసాగుతున్నాయని విమర్శించారు. పుట్టుక నుంచి చావు వరకు వివక్షను ఎదుర్కొంటున్న దళితుల పరిస్థితులను పట్టించుకోకుండా రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రాజధాని అమరావతిలో సైతం ఎస్సీలకు అద్దెకు ఇళ్లు ఇవ్వని పరిస్థితి ఉందని, ఉద్యోగులు పనిచేసే చోట కూడా వివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.





**నీటి నుంచి స్మశానం వరకు వివక్షే....**

దళితవాడల్లో తాగునీరు, రోడ్లు, నివాసాలు, విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలే కాకుండా చివరకు స్మశానవాటికల్లో అంత్యక్రియలు నిర్వహించడంలోనూ వివక్ష కొనసాగుతోందని శ్రీనివాసరావు అన్నారు. రాజ్యాంగం, చట్టాలు కల్పించిన హక్కులను అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల కోసం కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులు కాగితాలకే పరిమితమవుతున్నాయని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పిఎం కేర్స్ నిధుల్లో రూ.8 వేల కోట్లను ఎక్కడ, ఎలా ఖర్చు చేశారో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఎంఎస్ఎంఇల ద్వారా ప్రతి ఒక్కరినీ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం దళిత పారిశ్రామికవేత్తలకు రావాల్సిన సబ్సిడీ రూ.1,200 కోట్ల కోసం వారు కుటుంబాలతో సహా రోడ్డెక్కే పరిస్థితిని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు.

**పేదలను చదువుకు దూరం చేస్తారా?....**

90 శాతం మంది ఎస్సీ విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను విలీనం పేరుతో దళితవాడల నుంచి తొలగించడం ద్వారా పేద పిల్లలను విద్యకు దూరం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు ఏడు వేల సింగిల్ టీచర్ పాఠశాలలు కొనసాగుతున్నాయని, దళితులు నివసించే ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధి పనులను అర్ధంతరంగా నిలిపివేసిన ఘటనలు అనేకం ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ వైద్యం దయనీయ స్థితికి చేరుకుందని, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో సకాలంలో వైద్యం అందక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దక్షిణ భారతదేశంలో కేరళ విద్య, వైద్య రంగాల్లో అగ్రస్థానంలో ఉంటే ఆంధ్రప్రదేశ్ దిగజారడం పాలకుల చేతకానితనానికి నిదర్శనమన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో దళితులకు అందుతున్న ఉచిత విద్యుత్‌ను కూడా దూరం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలం ఇస్తామన్న హామీ రెండేళ్లుగా అమలుకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో 2.40 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండగా కేవలం పది వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించడం నిరుద్యోగులను మోసం చేయడమేనని విమర్శించారు. వెలుగొండ నిర్వాసితులకు పూర్తి నష్టపరిహారం, పునరావాసం కల్పించకుండా టెంట్లలో జీవించాల్సిన పరిస్థితి కల్పించడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. పంగులూరు మండలం నూజిళ్లపల్లి గ్రామస్తులు తమ పల్లె గుర్తింపునకు ఏర్పాటు చేయదలచిన ఆర్చ్, అంబేద్కర్ విగ్రహానికి అడ్డంకులు సృష్టించడం వివక్ష కాదా అని ప్రశ్నించారు.

**దళితుల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయొద్దు..**

దళితుల చైతన్యాన్ని పాలకులు తక్కువ అంచనా వేయవద్దని శ్రీనివాసరావు హెచ్చరించారు. గతంలో సామాజిక సమస్యలపై 1998లో జరిగిన ఉద్యమాన్ని గుర్తుచేస్తూ.. ఆ ఉద్యమ ఫలితంగానే జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పడిందన్నారు. కమిషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ స్ఫూర్తితో రాష్ట్ర యువత ముందుకు వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్ మాట్లాడుతూ నూజిళ్లపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కాలయాపన చేస్తున్న అధికారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసే శక్తులు దళితులు నిర్వహిస్తున్న పారిశుధ్య పనులు, కూలి పనులు చేపట్టి తమ సామాజిక నిబద్ధతను నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.

**వివక్ష పోతేనే అభివృద్ధి...**

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె మాబు మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో వందశాతం హామీలు నెరవేర్చామని ర్యాంకులు పొందిన ఎమ్మెల్యేలు అధ్యయన యాత్రలో వెలుగుచూసిన దళితవాడల సమస్యలపై తమకు తామే ఏ ర్యాంకు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో దళితవాడలను మినహాయించి గమిడిరాళ్లు నాటుతున్న పరిస్థితి, నగరాల్లో దళితులకు అపార్టుమెంట్లు విక్రయించని పరిస్థితి వివక్షకు అద్దం పడుతున్నాయన్నారు. వివక్ష కొనసాగుతుంటే దేశం అగ్రగామిగా ఎలా ఎదుగుతుందని ప్రశ్నించారు. సనాతన ధర్మం పేరుతో దేశాన్ని పురాతన దశకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. వివక్షకు వ్యతిరేకంగా ప్రజాసంఘాలు ఐక్య పోరాటం చేయాలని, రైతుసంఘం ముందుండి పోరాడుతుందని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో అసమానతలు లేని సమగ్ర అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ హైవేలు, ప్రైవేట్ కంపెనీల భూసేకరణకు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను నియమించి



అత్యంత వేగంగా భూసేకరణ చేస్తున్న ప్రభుత్వం.. అదే వేగంతో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకొటయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు 'పల్లెనిద్ర' పేరుతో సాధారణ గ్రామాల్లో కాకుండా దళిత పల్లెల్లో రాత్రి బస చేసి అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి పరిష్కరించాలని కోరారు. కంకణాల రమాదేవి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అసమానతలతో కూడిన దళితవాడలను అభివృద్ధి చేయటంలో పాలకులు నిత్యం వివక్షచూపుతున్నారని మౌలిక సదుపాయాలు కల్పనలో కూడా అసమానతలే కొనసాగుతా ఉన్నాయని వీటి మీద ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వారు తెలియజేశారు.

**సమస్యల పరిష్కారానికి జాయింట్ కమిటీ.... డిఆర్ఓ**

మహాధర్నా విషయం తెలుసుకున్న జిల్లా రెవెన్యూ అధికారి పి వి రమణ ధర్నా శిబిరం వద్దకు వచ్చారు. డిఎస్ఎంఎం జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురామ్ తదితరులు జిల్లాలోని పలు దళితవాడల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలకు సంబంధించిన వివరాలు, వినతిపత్రాలను అందజేసి జాయింట్ కమిటీ సమావేశం నిర్వహించి పరిష్కారం చూపాలని, లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. డిఆర్ఓ స్పందిస్తూ సమస్యలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు దృష్టికి తీసుకెళ్లి నిధుల లభ్యతను బట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక మొత్తంలో నిధులు అవసరమయ్యే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే నెల రెండో వారంలో జాయింట్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, అధ్యక్షులు కాలం సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జుజ్జూరి జయంతిబాబు, అధ్యక్షులు పమిడి వెంకటరావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎన్ మాలతి, జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు, జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి టి తిరుపతయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరస్వామి, విప్పర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగారు దయ చూపండి.... కందులూరు–మాలపల్లె స్మశానానికి రోడ్డు వేయండి

### మంత్రి స్వామిని కోరిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పైనం మధు





(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, ఆగస్టు 24)
కొండేపి నియోజకవర్గం టంగుటూరు మండలం కందులూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ మాలపల్లె లో స్మశానవాటికకు రహదారి సౌకర్యం లేక, చిల్ల చెట్లు ఉండడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పైనం మధు అన్నారు, మాట్లాడుతూ చిన్నపాటి వర్షం కురిసినా స్మశానానికి వెళ్లే మార్గం బురదమయంగా మారి జారుడు పరిస్థితి ఏర్పడుతుండటంతో అంత్యక్రియలు, ఇతర కర్మకాండలు నిర్వహించేందుకు కాలని ప్రజలు అవస్థలు పడుతున్నారు.

**సుమారు 470 ఓట్లు కలిగిన మాలపల్లె**

కాలనీలో డ్రైనేజీ, స్మశానవాటికకు రహదారి, సమస్యలు ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పలుమార్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని వారు చెబుతున్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా, కొండేపి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తమ నియోజకవర్గంలోని మాలపల్లె సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కాలనీవాసులు కోరుతున్నారు. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి మంత్రి కావడంతో సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించిన ప్రజలు, సమస్యలు అలాగే కొనసాగుతుండటంపై నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ కందులూరు మాలపల్లికి మాత్రం అభివృద్ధి ఫలాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి స్మశానవాటికకు పక్కా రహదారి, విద్యుత్ దీపాలు, డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంబేద్కర్ ను విదేశాల్లో ఆరాధిస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో అరెస్టు చేసి అవమానిస్తున్నారు

**నూజిల్లపల్లిలో అంబేద్కర్ విగ్రహ స్థాపనను అడ్డుకుంటున్న విద్యుత్ శాఖ మంత్రి**

**అంబేద్కర్ విగ్రహాన్ని అరెస్టు చేసిన దర్శి డిఎస్పి, జె పంగులూరు తహసిల్దార్‌ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్, ఎస్పీలు నూజిల్లపల్లి గ్రామాన్ని సందర్శించి అంబేద్కర్ విగ్రహ సమస్య పరిష్కరించాలి**

**దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)**

నూజిల్లపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ స్థాపనను విద్యుత్ శాఖ మంత్రి అడ్డుకుంటున్నారని, మంత్రి నియోజకవర్గం కనుక జిల్లా కలెక్టర్, ఎస్పీలు నూజిల్లపల్లి గ్రామాన్ని సందర్శించడం లేదని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద నూజిలపల్లి దళితులతో కలిసి నిరసన కార్యక్రమం చేసిన సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ విదేశాలలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను ఆరాధిస్తుంటే అంబేద్కర్ పుట్టిన దేశంలో అవమానిస్తున్నారన్నారు. ఇటీవల లండన్ వెళ్లిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లండన్‌లో అంబేద్కర్ చదువుకున్న లైబ్రరీ హాల్‌ను, నివసించిన ప్రదేశాన్ని సందర్శించి నివాళులు అర్పించారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న వారు జిల్లా కలెక్టర్, ఎస్పీలు కూడా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయంలో అంటరానితనాన్ని పాటిస్తూ అలసత్వాన్ని పాటిస్తున్నారన్నారు. జె పంగులూరు మండలం నూజిల్లపల్లి గ్రామంలో సర్వే నెంబరు 133 డొంక పోరంబోకు భూమిలో ఎస్సీ మాలలు ఆర్చి, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడానికి పూనుకుంటే పోలీస్, రెవెన్యూ అధికారులు సంవత్సరం కాలం నుండి అడ్డుకుంటున్నారన్నారు. ఈనెల 10వ తేదీన దళితులు ఏర్పాటు చేసుకున్న నూజిల్లపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ, జె పంగులూరు తహసిల్దార్ సింగారావు దళితులను అరెస్టు చేసి అంబేద్కర్ విగ్రహాన్ని కూడా అరెస్టు చేసి జె పంగులూరు తహసిల్దార్ కార్యాలయంలో నిర్బంధించారన్నారు. ఈ నెల 10న జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా దర్శి డిఎస్పి, అద్దంకి ఆర్డీవోలు సమస్య పరిష్కరిస్తామని చెప్పి హడావుడిగా శనివారం వచ్చి మొక్కుబడిగా ముగ్గు చల్లారన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం జాతీయ రహదారుల పై రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండకూడదంటే ఇటీవల అటల్ బిహారి వాజ్‌పేయ్ విగ్రహాలు జాతీయ రహదారుల పై ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కలెక్టర్, ఎస్పీలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అగ్రకుల రాజకీయ నాయకుల విగ్రహాల ఏర్పాటుకు లేని రూల్స్ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు ఎందుకు వర్తిస్తాయన్నారు. మార్టూరు మండలం దేగరముడి గ్రామంలో కూడా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేస్తే దళిత యువకులను తీసుకెళ్లి కాకి కోటింగ్ ఇచ్చిన అప్పటి మార్టూరు సిఐ శేషగిరిరావు, ఎట్టకేలకు దళితుల ఆందోళనతో బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అగ్రకుల అభ్యంతరాలను తోసిపుచ్చి అంబేద్కర్ విగ్రహానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. అద్దంకి నియోజకవర్గంలో అనుమతులు లేని రాజకీయ నాయకుల విగ్రహాలను కూడా తొలగించే ధైర్యం రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఉందా అని నీలం ప్రశ్నించారు. నూజిల్లపల్లిలో వెంటనే ఎస్సీ కాలనీ ఆర్చి, అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు స్థాపనకు జిల్లా కలెక్టర్, ఎస్పీలు సందర్శించి, అంబేద్కర్ విగ్రహాన్ని అరెస్టు చేయించిన దర్శి డిఎస్పి అద్దంకి ఆర్డీవో జె పంగులూరు, తహసిల్దార్ పై ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు దారా అంజయ్య, కాకమాను రవి, కిరణ్ కుమార్, పత్రా రాజేష్, దేవరపల్లి గోపి, కరుణాకర్, మేడికొండ మురళి, బంగారం, నూజిలపల్లి గ్రామ దళితులు, తదితరులు పాల్గొన్నారు.




# పీజీఆర్‌ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టండి

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం**

**క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అర్జీదారులకు పూర్తి సంతృప్తికరమైన న్యాయం జరగాలి**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 307 అర్జీల స్వీకరణ**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 24)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అధికారులు ప్రత్యేక చొరవతో, అత్యంత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలు, క్షేత్రస్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను అధికారులు నేరుగా పరిశీలించి, అర్జీదారుల సమక్షంలోనే పారదర్శకంగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఒకే సమస్య పై ప్రజలు పదేపదే కలెక్టరేట్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, రీ ఓపెన్ అర్జీలు రాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత రెవెన్యూ అధికారుల పైనే ఉందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను సరిచూసుకొని వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ సంబంధించి ఆర్ అండ్ ఆర్ పరిహారంపై ఎక్కువ అర్జీలు వస్తున్నాయని వీటిని న్యాయబద్ధంగా పరిష్కరించాలని తెలిపారు. స్వీకరించిన అర్జీల్లో సింహభాగం రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నందున, రెవెన్యూ సమస్యల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ప్రజల సంతృప్తే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం 307 అర్జీలు నమోదయ్యాయి. వీటిలో

రెవెన్యూ సంబంధిత అర్జీలు 129, ఇతర శాఖల సంబంధిత అర్జీలు 49, వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలకు సంబంధించి 129 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు వెంకట శివరామిరెడ్డి, అజయ్ కుమార్, డీఈవో సామా సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సురేష్ బాబు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బద్వేలులో భక్తిశ్రద్ధలతో శ్రీ శ్రీ శ్రీ భగవాన్ వెంకయ్యస్వామి 16వ ఆరాధన మహోత్సవం

**వెంకయ్య స్వామిని దర్శించుకున్న టీడీపీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణరెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, ఆగస్టు 24)**

బద్వేలు పట్టణంలోని ఎన్జీవో కాలనీలో శ్రీ శ్రీ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి 16వ ఆరాధన మహోత్సవాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఆలయ నిర్వాహకులు సముద్రాల దత్తాత్రేయ తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు ఘనంగా జరిపించారు. ఉదయం నుంచే భక్తులు విశేష సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, కాయా కర్పూరం సమర్పించి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. ఈ పావన కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవాన్ వెంకయ్య స్వామివారి దివ్య ఆశీస్సులు బద్వేలు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం సూర్యనారాయణ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తాదులందరికీ చిన్నిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అరవ రమణారెడ్డి,అరవ శ్రీనివాసులు రెడ్డిలతో పాటు పలువురు దాతలు కలిసి భారీ స్థాయిలో అన్నప్రసాదశీశీ వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం (మెరవణి) పురవీధులలో కన్నులపండువగా సాగింది. స్వామివారు భక్తులకు దర్శనమిస్తూ సాగిన ఈ మెరవణి వెంబడి ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఊరేగింపు పొడవునా భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు లహరి, మెడికల్ స్టోర్ సముద్రాల రాధాకృష్ణ, సముద్రాల విశ్వేశ్వరరావు సుజిత, జొన్నలగడ్డ శేఖర్ సులోషణ, మంచికంటి రాజా మానస, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, ధనలక్ష్మి, సముద్రాల రాజేంద్రప్రసాద్ సౌజన్య, యాదల్ల సుబ్బారావు లలిత, మునగ చలమయ్య, హరి, ఆలయ నిర్వాహకులు, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.







# మండల నూతన విద్యాశాఖాధికారిణి 1 గా నాగలక్ష్మి బాధ్యతలు స్వీకరణ



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 24)**

చిన్నగంజాం మండల నూతన విద్యా శాఖాధికారిణి 1 గా జె వి నాగలక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది అందరి సహకారంతో మండల విద్యా రంగాన్ని ఉన్నత స్థానంలో నిలబెడతానని ఆమె అన్నారు. ఈ సందర్బంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సత్యవాణిని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, హెచ్‌ఎంలు కలిసి అభినందించారు.

# ఎస్సీ కార్పొరేషన్ పథకాల పై ఎమ్మెల్యే ఏలూరి ఆరా



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 24)**

తాడేపల్లిలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్‌కుమార్, పర్చూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శంకర్‌శెట్టి చిరంజీవి పూల మొక్కను అందించి ఎమ్మెల్యే ఏలూరికి స్వాగతం పలికారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, వాటి అమలు తీరు తదితర అంశాలను ఎమ్మెల్యే ఏలూరి అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్‌కుమార్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు 'ప్రకాశం డిస్ట్రిక్ట్ గెజిటీర్లు' పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాల పై చర్చించారు.

# పేదలపాలిటీ వరం సీఎం సహాయనిధి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 24)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదే విధంగా వారి కుమారులు పుట్టినరోజు జరుపుకుంటున్న విగ్నేష్‌రెడ్డి తర్లుపాడు, గొట్లగట్టు, పొదిలి పట్టణాలలో ఆయా మండలాల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తంగా మునుపెన్నడు లేని విధంగా సోమవారం 145 మంది లబ్ధిదారులకు సుమారు 1 కోటి 24 లక్షల రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను, ఎల్‌ఓసిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం అని చికిత్స తీసుకున్న తర్వాత పేషెంట్లు అప్పుల పాలు కాకుండా సీఎం సహాయనిధి ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటివరకు మార్కాపురం నియోజకవర్గంలో సుమారు 2,000 మందికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులను పంపిణీ చేశామని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలపాలిటీ దైవమని కొనియాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం సహాయనిధి అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## విద్యార్థుల అభ్యసన ప్రమాణాల పై ప్రత్యేక దృష్టి సారించాలి సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 24)



విద్యార్థుల అభ్యసన ప్రమాణాల పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రకాశం జిల్లా అకడమిక్ మానిటరింగ్ పరిశీలకులు, డైట్ సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ అన్నారు. సోమవారం ఆయన ఎంఈఓ 2 రమణయ్యతో కలిసి మండలంలోని ఆకుతోట సంఘం ఎంపిపిఎస్



సందర్శించి పాఠశాల విద్యా ప్రమాణాలు, బోధన, రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని గుర్తించి, ఉపాధ్యాయులు సామర్థ్య ఆధారిత అభ్యసన ఫలితాలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి రుచి, పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎఫ్ఏ 1 స్టూడెంట్స్ అసెస్మెంట్ బుక్‌లెట్స్ దిద్దుబాటును పూర్తి చేసి, మార్కులను ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్‌లో యుద్ధప్రాతిపదికన నమోదు చేయాలని సూచించారు. హాజరు రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించి పెండింగ్ నమోదులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. మండలంలో ఇక పై వారానికి రెండుసార్లు క్రమం తప్పకుండా అకడమిక్ మానిటరింగ్ నిర్వహిస్తామని పేర్కొంటూ, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదలకు కృషి చేయాలని అలాగే ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

## యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 24)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా అంగవైకల్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబ విద్యార్థులకు తనవంతు సాహాయంగా సొంత నిధులతో





అంగవైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులకు పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల నందు చిన్నారులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విగ్నేష్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలేషా మాట్లాడుతూ యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ జీవించాలని విద్యార్థులకు కేకులు తినిపించి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లికార్జున, యువ నాయకులు మొహమ్మద్, రబ్బాని, జమీర్, రసూల్, మస్తాన్, సమీర్, గడ్డ హనుమారెడ్డి, మదర్ వలి, కిరణ్మయి, పలువురు పాల్గొన్నారు.

# దేవుని కడప ఆలయంలో వైభవంగా ప్రారంభమైన అష్టబంధన మహాసంప్రోక్షణ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, కడప, ఆగస్టు 24)

దేవుని కడపలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జీర్ణోద్ధారణ అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు సోమవారం ఆగమోక్తంగా, అత్యంత భక్తిశ్రద్ధల నడుమ ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉదయం 8 గంటలకు అర్చకులు శాస్త్రోక్తంగా మనోన్మాన ప్రమాణ శాంతి హోమం, కుంభస్థాపన, పంచాగ్ని ప్రణయనం, శాత్తుమొర తదితర పవిత్ర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం యాగశాలలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆగస్టు 25 (మంగళవారం) ఉదయం 7.30 గంటలకు చతుస్థానార్చన, ఏకశీతి



కలశ స్నపనం, మూర్తి హోమం, ప్రధాన ఘట్టమైన అష్టబంధనం నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటలకు శయ్యాధివాసం, తత్వ హోమాలు, శాంతి హోమాలు ఉంటాయి. ఆగస్టు 26 (బుధవారం–మహాసంప్రోక్షణ) ఉదయం 7 గంటలకు చతుస్థానార్చన, ప్రాయశ్చిత్త హోమాలు ఉంటాయి. అనంతరం ఉదయం 9.45 నుండి 11.30 గంటల వరకు (శ్రవణా నక్షత్రం, తులా లగ్నంలో) మహా పూర్ణాహుతి, మహాసంప్రోక్షణ, కళాకర్షణ వేడుకలు ఆగమ శాస్త్రోక్తంగా జరుగుతాయి. మహాసంప్రోక్షణ అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఏఈవో రవి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్‌రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.





# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ

### నిర్ణీత గడువులోగా పరిష్కారానికి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 24)

వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యల పై మొత్తం 147 ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ఫిర్యాదులపై చట్టపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా నిష్పక్షపాతంగా విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, చట్ట పరిధిలో పరిష్కరించగల ప్రతి ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా కల్పించారు.

**ఎస్పీ ముఖ్య ఆదేశాలు**

ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించాలి. నిర్ణీత గడువులోగా చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి. బాధితుల సమస్యలను సానుభూతితో విని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా పరిష్కరించాలి. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్‌శాఖ పై నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలి. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్ సుధాకర్, డిటిసి డిఎస్పీ అబ్దుల్ కరీం, పలువురు పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# రెండేళ్ల నమ్మకం ప్రజల ముంగిటకు కూటమి అభివృద్ధి, సంక్షేమం

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 24)

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు కంభం అర్బన్ కాలనీలో "రెండేళ్ల నమ్మకం–డోర్ టు డోర్ కార్యక్రమం" నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను నాయకులు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ యూనిట్ ఇన్‌చార్జి సయ్యద్ నూరుల్లా ఖాదిరి, కంభం పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి జెడి బాబు, కంభం మండల టీడీపీ ఉపాధ్యక్షులు మేడిగ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు నల్లబోతుల మధు, తదితరులు పాల్గొన్నారు.





# మద్దిరాలపాడులో ఎనిమిది ప్లాట్ల ఆక్రమణ పై కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలోని నెప్పల సుబ్బారాయుడు కాలనీలో సర్వే నంబర్లు 125/11, 15, 17 మధ్య ఉన్న ఎనిమిది ప్లాట్లను కొంతమంది ఆక్రమించారని గ్రామ మాజీ సర్పంచ్ స్వర్ణ అనురాధ, గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన హాల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణ అనురాధ మీడియాతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఖాళీ స్థలంలో కమిటీ హాల్ నిర్మించాలని గతంలో నిర్ణయించామని తెలిపారు. అయితే నిధుల కొరత కారణంగా ఇప్పటివరకు నిర్మాణ పనులు చేపట్టలేదన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాన్ని గ్రామానికి చెందిన డోల బాబురావు, కనపర్తి వీరాంజనేయులు, ఆంబోతు రాజీవ్ గాంధీ, కొమ్ము సాలేను, చాట్లగట్ట రూతు, చింతల రమాదేవి తదితరులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని ఖాళీ చేయాలని గ్రామస్తులు కోరినప్పుడు వారు గొడవకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామస్తులంతా కలిసి ఒంగోలు తాలూకా పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎనిమిది ప్లాట్లలో ఉన్నవారిని ఖాళీ చేయించి, గ్రామస్థుల అవసరాల కోసం కమిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడి గ్రామస్థులకు న్యాయం చేయాలని మాజీ సర్పంచ్ స్వర్ణ అనురాధ, గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు.

## దళితుల భూ సమస్యల పై రెవెన్యూ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మికి ఫిర్యాదు చేసిన దళిత నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 24)

ప్రభుత్వం జీవోలు ఇచ్చి కూడా అమలు కానీ దళితుల భూ సమస్యలు పరిష్కరిస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు సోమవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన సిసిఎల్ఏ, రెవెన్యూ చీఫ్ సెక్రటరీ జయలక్ష్మి కి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నక్సలైట్లకు ప్రభుత్వ చర్చలప్పుడు నియమించే ఆమోదించిన కోనేరు రంగారావు భూ కమిటీ జీవోలు జిల్లాలలో అమలు కావడం లేదన్నారు. జిల్లాకు ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రెవిన్యూ డివిజన్‌కు ఒక కెఆర్‌సిసి తహసిల్దారు ఉన్న దళితుల భూ సమస్యలు పట్టించుకోవడం లేదు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మూడు నెలలకు ఒకసారి జరగవలసిన కెఆర్‌సిసి సమీక్ష సమావేశం కూడా జరగటం లేదన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ హత్య కేసుల్లో బాదిత కుటుంబాలకు ఐదు ఎకరాల మెట్ట లేదా రెండున్నర ఎకరా మాగాని భూమి ఇవ్వాలని 2020 సంవత్సరంలో అప్పటి సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ ముద్దాడ రవిచంద్ర ఇచ్చిన ఆదేశాలు జిల్లాలలో అమలు చేయడం లేదు. ఎస్సీ, ఎస్టీ హత్య కేసుల్లో సాగు భూములే కాదు కనీసం ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వడం లేదన్నారు. అలాగే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 306 ద్వారా పదేళ్లు దాటిన ప్రభుత్వ భూములు డీకే ఇంటి పట్టాలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆదేశాలు ఇచ్చినా, జిల్లాలలో అమలు కావడం లేదన్నారు. మండల స్థాయిలో తహసిల్దారులు మాకు తెలియదన్నారు. అలాగే జీవో నెంబర్ 1235 ద్వారా దళితులకు స్మశాన భూములు ఇవ్వాలని ప్రభుత్వ భూమి లేకుంటే పట్టా భూములు కొనయిన ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినా అమలు కావడం లేదన్నారు. దళితుల ఇళ్ల స్థలాలు, స్మశాన భూములు ఎస్సీ, ఎస్టీ హత్య కేసుల్లో బాధితులకు ఇవ్వవలసిన ఇళ్ల స్థలాలు పొలాలను బాధితులకు ఇచ్చేలా రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లను ఆదేశించాలని రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సిసిఎల్ఏ విజయలక్ష్మికి ఒంగోలు కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు. ఈసీఎల్ ఏను కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, అంకం కిరణ్ కుమార్, పత్రా బంగారం, కరుణాకర్, మురళి తదితరులున్నారు.